ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 24 మే, 2024 | పేజీలు : 05

## నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ నమోదు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో నకిలీ విత్తనాలు నియంత్రణ చర్యలపయో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ రైతులకు డీలర్లు, ఫర్టి లైజర్ షాపు యజమానులు నకిలి, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించొద్దని అన్నారు. నకిలీ విత్తనాలు,

తరువాయి 5లో

# ఫసల్‌బీమా యోజనకు రైతు పంట వివరాలు కావాలి

### కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః** ప్రదాన మంత్రి ఫసల్ భీమా యోజన పంట బీమా రైతు చేతికి అందాలంటే రైతు ఏ పంట పండిస్తున్నాడనే వివరాలు పక్కగా నమోదై ఉండాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా వ్యవసాయ శాఖ లోని సహాయ సంచాలకులు మండల వ్యవసాయాధికారులు, ఉద్యానశాఖ అధికారులు ,ప్రణాళిక శాఖాఅదికారులు ,అభ్యుదయ రైతులకు వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు (డైరెక్టర్) గోపి ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా విచేసారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు (డైరెక్టర్) గోపి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగినప్పుడు రైతును ఆర్థికంగా ఆదుకోనుటకు పంటల బీమా పథకం ప్రదాన మంత్రి ఫసల్ భీమా యోజన ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వానకాలం 2024 నుండి పిఎంఎఫ్‌బివై స్కీమ్‌లో నిర్ణయించిదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పంట బీమా రైతు చేతికి అందాలంటే రైతు ఏ పంట పండిస్తున్నాడనే వివరాలు పక్కగా నమోదై ఉండాలన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ప్రయోజనాలు గ్రామ సభల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఏఈఓ ల సమన్వయంతో రైతులకు ప్రదానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రయోజనాలు పొందేలా రైతుకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో యూనివర్సల్ కవరేజ్ ఎంపిక చేయబడిన ఏరియాల్లోని అన్ని ఎంపిక చేయబడిన పంటలకు పంటల భీమా పథకం వర్తించేయడం రైతులకు ఉచితం రైతుల ప్రీమియం వాటాను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని సాంకేతిక ఆదారిత నమోదు ,నమోదు సమయం నుండి దిగుబడి అంచనా ,పంటనష్టం అంచనా, క్లెయిమ్ పరిస్కారం, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం జరుగుతుందనే అంశాలపై మాస్టర్ ట్రైనర్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, జిల్లా వ్యవసాయాధికారులు నరసింహారావు, శివప్రసాద్, గోవింద్ ,సిపిఓ లు బాలచారి చంద్రశేఖర్ రాజు ,మాన్య ఉద్యానశాఖ అదికారులు ,నరసింహరావు, శివప్రసాద్, గోవింద్ సిపిఓ లు బాలశౌరి ,చంద్రశేఖర్, రాజు ,మాన్య ఉద్యాన శాఖ అధికారులు సోమేశ్వర్‌రావు, నర్సయ్య, ఆదర్శ రైతులు సిబ్బంది పాల్గొన్నారు.




# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** నాన్యమైన పత్తి విత్తనాలు మాత్రమే విక్రయించాలి, కల్తి విత్తనాలు విక్రయిస్తే ఉపేక్షించేది లేదు. రైతుల్ని మోసం చేయాలని చూస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో డిసిపి సీతారాం, ఎసిపి అంకిత్ కుమార్ శంభ్వాల్‌తో కలిసి వానాకాలం పంట విత్తనాలు, ఎరువుల, పురుగు మందులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయంపైనే ఆదారపడి జీవనం సాగిస్తారన్నారు. జిల్లాలో 237 విత్తనాలు, 238 ఎరువులు పురుగు మందుల షాపులు ఉన్నాయని, వీరంతా లైసెన్స్ కలిగి ఉన్నారన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖ, ఎరువుల డీలర్లను సమన్వయంతో పనిచేయాలని, కల్తీ విత్తనాల సరఫరా జరగకుండా చూడాలన్నారు. రైతులు విత్తనాల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9398616041 నెంబర్‌కు పోన్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎంఎఓలు, ఏఈఓలు, అకస్మిక తనికీలు చేపట్టాలని, నకిలీ విత్తనాలు విక్రయించే దుఖానాల యజమానులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. జిల్లా పోలీస్, వ్యవసాయ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌పోర్సు బృందాలు ఏర్పాటు చేయాలని, విస్తృత తనిఖీలు నిర్వయించాలన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందే విధంగా చూడాలని, కల్తీ వితానాల విక్రయానికి ఆస్కారం లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. డీలర్లు అందరు విత్తన చట్టానికి ఓబడి నిబంధనలను అనుసరిస్తూ వ్యాపారం నిర్వయించాలని, ఎట్టి పరిస్థితిలో నకిలీ విత్తనాలు విక్రయం చేయరాదాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పజ్జూరి గోపయ్యతో పాటు వ్యవసాయశాఖ అధికారులు, ఫర్టిలైజర్స్ వ్యాపారులు పాల్గొన్నారు.



# అకస్మిత తనిఖీలు చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/మల్హర్ :** జయశంకర్ జిల్లా మల్హర్ మండలం లోని కొండంపేట గ్రామంలోని యూ పి యెస్ పాఠశాల, కొయ్యుర్ గ్రామ శివారు లోని పివి నగర్ యూపియెస్ పాఠశాల, తాడిచెర్ల లోని యెస్‌సి కాలనీ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తు పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలో మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించిన ఆయన పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. ఎత్తు పల్లాలు లేకుండా పాఠశాల అవరణను ఉపాధి హామీ పథకం పనులు చేపట్టి మట్టితో నింపాలని అన్నారు. విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వీలుగా వాషింగ్ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. పనులు వేగంగా జరగాలని పాఠశాల పునః ప్రారంభం నాటికి అన్ని పనులను పూర్తి చేసి పాఠశాలలను ఆహ్లాదకరంగా తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం కొండంపేట గ్రామంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖి నిర్వహించి దాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత, తేమ శాతం పాటించాలని 17 శాతం కంటే తేమ తక్కువ ఉండేలా రైతులు వరిదాన్యం ఎండ బెట్టాలని రైతులకు సూచించారు. అకాల వర్షాలతో సెంటర్లలో వరిధాన్యం తడిసి పోవడం జరిగింది. కాబట్టి రైతులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని ప్రతి చివరి గింజ వరకు వరిదాన్యం కొనుగోలు చేస్తామని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. పివి నగర్ సమీపంలోని బొగ్గులవాగు స్ట్రీమ్ 3 క్రింద గుర్తించిన ఇసుక రీచ్ ను సందర్శించి పేదల ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని స్థానిల తాశిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అవినాష్, తాశిల్దార్ రవికుమార్ ఎంపీడీవో శ్యామ్ సుందర్, పిఆర్ ఏ ఈ లు ,వివో ఏ, ఎంపీపీ చింతలపల్లి మలహల్రావు లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గొంతుక తీన్మార్ మల్లన్న



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రజల సమస్యలు తెలిసినవాడు ప్రశ్నించే గొంతుక జర్నలిస్టు తీన్మార్ మల్లన్న వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిద్దామని మాజీ మేయర్ వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాష్ రావు అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని వినాయక గ్రాండ్ హోటల్ లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓటమి చెందిన తీన్మార్ మల్లన్న ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వామపక్షాలకు తరఫున పోటీలో ఉన్నారని ఆయనను పట్టభద్రులంతా భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశానుసారం తాము మీడియా సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఉద్యోగస్తులకు సరిగా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతినెల ఐదో తారీకు లోపు ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నట్లు ప్రకాష్ రావు వివరించారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుపరుస్తుందని ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అలాంటి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా తీన్మార్ మల్లన్నకు పట్టణ ఆర్యవైశ్య సంఘం తో పాటు ఆవోప సంపూర్ణ మద్దతు ఇసన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనూపూనూరి వీరన్న, కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి, మల్యాల వీర మల్లయ్య, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటి గణప సముద్ర దక్షిణముఖ ఆంజనేయస్వామి 52వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పౌర్ణమి పర్వదినం సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని దుగ్యాల అమృఆగమ రావు, దుగ్యాల స్వరూ వెంకటనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలతో పాటు హనుమాన్ మాల ధారణ భక్తులకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## విత్తనాలు, ఎరువుల్లో కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠినచర్యలు తప్పవు




**ప్రజాపక్షం/నర్సంపేట :** వర్షాకాలం సీజన్ త్వరలో ప్రారంభం కానుండడంతో రైతుల అవసరాలను ఆధారంగా విత్తనాలు, ఎరువుల్లో కృత్రిమ కొరత సృష్టించి, వాటిని బ్లాక్ మార్కెట్‌కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నర్సంపేట మండల వ్యవసాయాధికారి కృష్ణకుమార్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని విత్తన,ఎరువుల షాపులను గురువారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 202425 వానకాలం నాటికి సంబందిచిన సీజన్ ప్రారంభమైందని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసేందుకు దుకాణాలకు వస్తున్నారని, ఇదే అదునుగా బావించి డీలర్లు ఎలాంటి కృత్రిమ కొరత సృషించొద్దని, ఎంఆర్‌పి ధర కంటే అధికంగా విక్రయించొద్దని, మా దృష్టికి వస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయావిస్తరణ అధికారులు అశోక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్నను గెలిపించండి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఈనెల 27 జరిగే పట్టభద్రుల ఉప ఎన్నికలో ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అధిక మోజారిటీతో గెలిపించాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణలో పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ మరిచిందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోడీ మోసం చేసారన్నారు. మెగా డిఎస్‌సి వేస్తానని చెప్పిన కెసిఆర్ గ్రూప్ 1,2 పరీక్ష పేపర్ లీకేజీ చేసి టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వంలో ప్రభుత్వ సంస్థలను ప్రైవేటికరణ చేసి నిరుద్యోగ వ్యవస్థను పెంచిదన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. ప్రజల పక్షాన పోరాడే తీన్మార్ మల్లన్నను ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికలో భారీ మోజారిటీతో గెలిపించి శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేసారు.

## ఏనుగు వాహనం ప్రారంభించిన ఎంఎల్ఏ జిఎస్ఆర్



**ప్రజాపక్షం/శాయంపేట:** శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు గురువారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. పూజ అనంతరం స్వామి వారి శేషవస్త్రంతో దేవాలయ ఛైర్మన్ సామల బిక్షపతి, జిన్నా ప్రతాప్ రెడ్డి, సైనారెడ్డి సన్మానించారు. అనంతరం నూతనంగా నిర్మించిన రథాన్ని ఆయన ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి చల్ల చక్రపాణి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, దూదిపాల బుచ్చిరెడ్డి, తెలంగాణ కొమురయ్య, చిందం రవి, బాసాని మార్కండేయ, రవిపాల్, మారపల్లి రాజు, రమేష్, శ్రీను, కొమ్ముల భాస్కర్, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, జంగారెడ్డి, జిన్నా కృపాకర్ రెడ్డి, ప్రపంచ రెడ్డి, వల్పదాసు వెంకటరమణ, దుబాసి కృష్ణమూర్తి నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి




**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** ప్రజా గొంతుక, నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలపై నిత్యం ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను ఈనెల 27న జరుగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ కోరారు. గురువారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దేవయ్య పటేల్ మాట్లాడుతూ కాపు సామాజిక వర్గం తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషి చేయాలని, ఇతర బీసీ వర్గాలను కూడా కలుపుకుని పోవాలని కోరారు. తీన్మార్ మల్లన్న గెలుపుకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, విద్యార్థులు,నిరుద్యోగులు అందరూ తీన్మార్ మల్లన్న సీరియల్ నెంబర్ 2 పై తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. రానున్న సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలలో మున్నూరు కాపులను సంఘటితం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో కాపు చైతన్యయాత్ర సమావేశలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో మున్నూరు కాపుల జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, పశ్చిమ కో ఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి బండి కుమారస్వామి, వరంగల్ యూత్ అధ్యక్షులు కొరివి పరమేష్,, తూర్పు కో ఆర్డినేటర్ పోతు కుమారస్వామి,సాగర్ల శ్రీనివాస్, మీసాల ప్రకాష్,తోట రమేష్,మాడిశెట్టి వరుణ్, దశరథ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపడి పాడిఆవు మృతి



**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని సోడశపల్లి గ్రామాంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీవర్షానికి గ్రామానికి చెందిన జినుకల రవి తండ్రి రాజయ్యకు సంబందించిన పాడి ఆవు దాదాపు 90 వేల రూపాయల విలువగల పాడి ఆవు మృతి చెందగా మల్లికుదుర్ల పశువైద్యాధికారి డా,స్రవంతి సంఘటనా స్థలాన్ని సంధర్శించి మృతిచెందిన పాడిఆవును పోస్టుమార్టం నిర్వహించారని బాధితుడు రవి తెలిపారు,బాదితుడు రవి వివరాలప్రకారం పాడిఆవు దాదాపుగా 90 వేల రూపాయల విలువగల ఆవు బుధవారం అర్ధరాత్రి సమయంలో భారీవర్షం పడడం వలన పిడుగుపడి మరణించిందని దీనిమీద ఆదార పడి నేనునాకుటుంబం సభ్యులము జీవిస్తున్నామని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి నన్ను నాకుటుంబసభ్యులను ఆదుకోవాలని కోరారు

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన అన్వర్ హుస్సేన్ (ఖలీల్) కుటుంబానికి సామాజిక సేవకుడు పోతుల రాములు యాదవ్ రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి తరుపున బుడిగ రామచంద్రం, రేణుగుంట సత్యనారాయణ, కొక్కుల కొండబాబు, వస్పరి నరసింహులు, కొక్కులకొండ లింగయ్య, దొమ్మట వెంకటేశం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు పోతుల రాములు యాదవ్‌కు ధన్యవాధాలు తెలిపారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడిన ఏఎస్‌ఓలు



**ప్రజాపక్షం/గణపురం:** గ్రామీణ స్థాయి అవగాహన కోసం మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల కేంద్రం నుండి శిక్షణ నిమిత్తం చెల్పూర్ గ్రామానికి విచ్చేసిన ఏఎస్ఓ లు పాయల్, మేఘా భారతి, రిషి రాజ్, పూజా సింగ్, శివం కందేల్వాల్, జై ప్రకాష్ లు గురువారం వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయంలో అనుసరిస్తున్న విధానాలు, పథకాలు, సబ్సిడీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది రైతులు ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్నారు. ఎంతమంది రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కలదు ఎంతమంది రైతులు ఏఏ పంటలు వేస్తున్నారు. అనే వివరాలను నమోదు చేసుకున్నారు. రైతుబంధు, రైతు బీమా పథకాల గురించి తెలుసుకొని ఆశ్చర్యపోయారు. వ్యవసాయానికి విద్యుత్ ఉచితంగా ఇస్తున్నమని తెలుసుకొని ప్రశంసించారు. రైతు వేదికలు,రైతు కల్లాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రణయ్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలో ప్రజా సంఆల ఆధ్వర్యంలో గురువారం బుద్ధ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో బౌద్ధంను ముందుకు తీసుకుపోయినది సామ్రాట్ అశోకుడైతే ఆధునిక బారతంలో డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు.ఆయన ఒక్క మాటతో 1956 విజయ దశమి రోజున 5 లక్షల మందితో మరునాడు మరో 3 లక్షల మంది బౌద్ధ మతంలోకి మారారని అన్నారు భారత రాజ్యాంగంలోని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంను అంబేద్కర్ బౌద్ధం నుండే సేకరించినట్లు చెప్పడానికి గుర్తు చేసారు.బౌద్ధం శాంతిన అహింసను బోదిస్తుంది అందుకే ప్రపంచానికే భారత దేశం శాంతిని చేపుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో అక్కల బాపు,దయ్యం పోచయ్య,ఉమేష్ రాజయ్య,పీక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేపలవేటలో సాంప్రదాయ బెస్త గంగపుత్రులదే తోలి హక్కు



**ప్రజాపక్షం/వర్థన్నపేట:** వరంగల్ జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ మత్య విభాగము చైర్మన్ గా ఇటీవలే నియమితులైన వర్థన్నపేటకు చెందిన గుడిబోయిన సారంగపాణి గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ చేపల చెరువులలో చేపల వేట పై తోలి హక్కు సాంప్రదాయ మత్యకార బెస్త గంగపుత్రలదే అని స్పష్టము చేసారు రాష్ట్ర ప్రభుత్వము తరుపున మత్యకారుల కోరకు అమలు చేస్తున్న వివిధ సన్షేమా పథకాలలో కొత్తగా ఏర్పాటు మత్య సహకార సంఘాలలో మహిళ మత్యకార సంఘులు మత్యకార మార్కెటింగ్ సొసైటీలు ఇతర సభ్యత్వ నమోదు కార్యకరములలో తోలుత సాంప్రదాయ మత్యకార బెస్త గంగపుత్రులకు ప్రాధాన్యత కల్పించే విధముగా కృషి చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేయాలనీ కోరారు.

## మాదపూర్‌లో రెండు నెలలుగా మంచినీటి ఎద్దడి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** మంచినీటి ఎద్దడితో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి ట్యాంకు సరఫరా లేక గత రెండు నెలలుగా చెడిపోవడంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామనరు రెండు నెలలుగా పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్‌కు పలుసార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడంలేదని అన్నారు. మంచి నీటి కోసం వ్యవసాయ బోర్ల నుండి చిన్న పెద్దలు బిందెలతో పరుగులు తీస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పై అధికారులు కలగజేసుకొని తమ గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు కిష్టయ్య, సంజు, మహేందర్, నర్సింలు, లింగయ్య, కిష్టయ్య, ప్రభాకర్, బ్యాగర్ కిష్టయ్య తదితరులున్నారు.

## మంత్రి వెంకట్‌రెడ్డికి జన్నదిన శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కొమటి రెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా తిగుల్ మాజీ సర్పంచ్ భానుప్రకాశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి నివాసంలో తన సహచరులతో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకట్ రాంరెడ్డి, యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, వెంకటేశ్, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పది సంవత్సరాలు నిండిన పెన్షన్ లేదు



**ప్రజాపక్షం/వర్థన్నపేట :** 10 సంవత్సరాలైనా పెన్షన్ అందటం లేదంటూ వర్థన్నపేట బండౌతపురం గ్రామానికి చెందిన గండు. రజిత మహేందర్ అన్నారు. వారికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నట్లు భాధితురాలు గండు రజిత తెలిపారు. రజిత వివరాల ప్రకారం నా కుమారుడు గండు రాజ్ కుమార్ పుట్టుకతోనే వికలాంగుడిగా జన్మించాడు. నా భర్త మహేందర్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ రెండు సంవత్సరాల క్రితం మరణించాడని, మాది నిరుపేద కుటుంబం ఏలాంటి ఆస్తులు లేవు.మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదని, నా కుమారుడు రాజ్ (14)వికలాంగుడని గుర్తించి సదర్ క్యాంపులో సర్టిఫికెట్ జారీ చేశారు. 7వ తరగతి పూర్తి చేశాడు.నా భర్త చనిపోయిన కోద్ది రోజులకు వితంతువు ఫించన్ కు ఆప్లికేషన్ పెట్టుకున్నాను.అలాగే నాతో పాటు నా కుమారుడికి వికలాంగుల పెన్షన్ కోసం పలుమార్లు ఆప్లికేషన్ పెట్టుకున్నాను. కుమారుడికి వికలాంగుల పెన్షన్ తల్లికి వితంతువు పెన్షన్ రావడం లేదని భాధితురాలు తమ ఆవేదన వ్యక్తం చేశారు.కూలి పనులు చేసుకుంటూ పిల్లలను చదువుపిస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాను. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ స్పందించి తమకు పెన్షన్ మంజూరు చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## క్షణికావేశంలో ఉరి వేసుకుని యువకుడీ ఆత్మహత్య



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** తండ్రితో గొడవపడి క్షణికావేశంలో ఓ యువకుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని గోవర్థనగిరి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లి జిల్లా నేరేడుపల్లి గ్రామానికి చెందిన బర్ల సదయ్య కుమారుడు బర్ల హరీష్ (20) అనే యువకుడు తండ్రి సదయ్యతో వరి ధాన్యం పట్టించే విషయంలో గొడవపడి ఇంట్లో ఎవరికి చెప్పకుండా తన హీరోహొండా గ్లామర్ టీఎస్ 19బి 4939 నెంబర్ గల బైక్‌పై గోవర్థనగిరి గ్రామ శివారులోని దొంతుల సమ్మయ్య బావి వద్దకు చేరుకుని పక్కనే ఉన్న చింతచెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో చుట్టుపక్కల రైతులు ఉరేసుకున్న యువకున్ని చూసి పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలు సేకరించే పనిలో ఉండగా అక్కడ వారికి బీర్‌బాటిల్, రెండు పురుగుల మందుల డబ్బాలు, బైక్ లభించాయి. బైక్ ఆధారంగా యువకుడు భూపాలపల్లి జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. దీంతో స్థానిక పోలీసులు అక్కడి పోలీసులకు సమాచారం అందించి యువకుని కుటుంబ సభ్యులకు హరీష్ మరణవార్తను తెలియజేయగా మృతుని కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని విలపించారు. పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీనిపై మృతుని అక్క దివ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి నరేష్ తెలిపారు.

## తీన్మార్ మల్లన్న గెలుపుకై కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు గురువారం మండలంలోని మైలారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్ట భద్రులు తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఐ రెడ్డి ఎల్లారెడ్డి, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, ఉపాధ్యక్షులు చెడిపాక యాకయ్య, నాయకులు ఉల్లెం గుల యాదగిరి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, కాంగ్రెస్ నాయకులు గౌతమ్ రెడ్డి, గూడెల్లి వెంకన్న, గాడిపెల్లి సారయ్య, కొమ్ము సతీష్,సాంబరాజు, మైబు రెడ్డి, యాకూబ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పిడుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో ఘనంగా రథోత్సవం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అధికారులు రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీసోమేశ్వర లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ అర్చకుల మంత్రోత్సవాల నడుమ ఉదయం 4 గంటలకు ఉత్సవ మూర్తులను రథంపైకి చేర్చి వివిధ రకాల పూలతో అలంకరించగా దేవుని రథ సేవకులు (పద్మశాలి కులస్థులు) ఆలయం నుండి రథాన్ని తీసుకుని గుడివాడ చౌరస్తా నుండి బొడ్రాయి మీదుగా రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి ఆలయం వరకు రథోత్సవాన్ని నిర్వహించగా భక్తులు మంగళ హారతులతో తరలివచ్చి స్వామి వారికి హారతులు, కొబ్బరికాయలు సమర్పించి వారి భక్తిని చాటుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు,పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** పట్టభద్రులు విద్యావంతుడైన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో 200ల మంది పైచిలుకు గ్రాడ్యుయేట్స్‌తో నిర్వహించిన ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలు ఒక బ్లాక్‌మెయిలర్‌కు, ఒక విద్యావంతునికి జరుగుతున్న పోటీ అన్నారు. పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించేతత్వం కలిగిన ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాల్సిన బాధ్యత ప్రతి గ్రాడ్యుయేట్ మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రాడ్యుయేట్స్, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ బోనాల పండుగకి హాజరైన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో దుర్గమ్మ పండుగ బోనాలకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరుకాగా ఈ సందర్భంగా రఘునాథపల్లి గ్రామస్థులు అమ్మవారికి బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించి ప్రజలను చల్లగా దీవించి సుఖ సంతోషాలతో ఉండేవిధంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, ఎంపీపీ సుదర్శన్, పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, నాయకులు శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ రాజు, బిక్షపతి, మండల అధ్యక్షులు ఐలయ్య, యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలని జనగామ డీఆర్డీవో మొగులప్ప అన్నారు. గురువారం మండల కార్యాలయంలో పంచాయితి కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్డీవో మొగులప్ప మాట్లాడుతూ వచ్చే హరితహారంలో మొక్కలను నాటులకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని, పనికి వచ్చే ప్రతి కూలీకి కనీసం రూ.250 వేతనం పొందేలా తగు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రతి గ్రామం నుండి కనీసం 200మందికి తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలన్నారు. జిల్లాలో జఫర్‌గడ్ మండలం ఉపాధి హామీ పని కల్పించడంలో ప్రథమస్థానంలో ఉందని అందుకు అందరినీ అభినందిస్తూ రానున్న రోజులలో కూడా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామి కల్యాణం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో గురువారం స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం వేద పండితులు పరాశరం సుదర్శన చారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మల్లన్నను అధిక మెజారీటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/వాజేడు:** ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని భద్రాచలం నియోజకవర్గం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం వాజేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల వారీగా కమిటీలు వేసుకొని ఓటు బ్యాంక్‌ను మరింత బలపరిచే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి తోటకూర రవిశంకర్, రమేష్‌గౌడ్, రాజ, వాజేడు ఎంపిపి శ్యామల శారద, జడ్పీటిసి తల్లడి పుష్పలత, సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లె డేనార్జున్, ప్రసాద్ బాబు, రాజు, వత్సవాయి జగన్నాథరాజు, కళ్యాణ్ వర్మ, కాకర్లపూడి విక్రాంత్, నవాబ్, ఈశ్వర్, షేక్ ఖాజావలి, చెన్నం ఎల్లయ్య, ఆలం ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మొదలైన సర్పంచ్ ఎన్నికల సందడి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఎన్నికల కమిషన్ పంచాయితి ఎన్నికలకు సిద్ధమవుతున్న సమాచారంతో గతంలో పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థులు, కొత్తగా పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు బలాబలాలను అంచనా వేసుకుంటూ పావులు కదుపుతున్నారు. మొత్తం ఓట్లు ఎన్ని అందులో ఎన్ని పోలయ్యే అవకాశం ఉంది, గతంలో గెలిచిన వారికి వచ్చిన ఓట్లు ఎన్ని, ఓడిన వారికి ఏ వార్డుల్లో నష్టం జరిగిందని నాటి రాజకీయ పరిస్థితులు ఏంటి, ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మనం ఎలా ముందుకు వెళితే బయట పడుతామని తమ అనుచరులతో లెక్కలు వేసుకుంటూ, దావతులు చేసుకుంటూ బలనిరూపణ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్లపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. మండలంలో 15 గ్రామ పంచాయతిలు ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా కాంగ్రెస్ ఆశావహుల సంఖ్య భారీగానే ఉంది. స్థానిక సంస్థల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనేది రాజకీయ విశ్లేషకులు సైతం అంచనా వేస్తుండడంతో హస్తం అభ్యర్థుల జాబితా ఎక్కువగా ఉంటుందని టాక్ నడుస్తుంది. జూన్ 4వ తేదీరోజు వెంటనే లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్నికల కోడ్ ముగియనుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కూడా లోక్‌సభ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని ప్రకటన చేసింది. సర్పంచ్ పదవి కాలం ముగియడంతో ప్రత్యేక పాలన కొనసాగుతుంది. రిజర్వేషన్లపై నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పుడున్న రిజర్వేషన్లను ఇస్తారా లేదా మారతాయా అనేది కూడా చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా గ్రామ పంచాయితీల పోరు ఈ సారి రసవత్తరంగానే మారనుంది.




## అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహుని కల్యాణం



**ప్రజాపక్షం/నెక్కొండః** గత వంద సంవత్సరాల నుండి వరంగల జిల్లా నెక్కొండ మండలంలోని పనికరలో వెలిసిన లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణాన్ని గర్రెపల్లి ప్రతాపరెడ్డి దంపతులు నిర్వహించగా, స్వామివారి కళ్యాణం అనంతరం గ్రామంలో దేవాలయ ప్రాంగణంలో ఇనుగాల వెంకటరెడ్డి దంపతులు మహా అన్నదానాన్ని నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీ నరసింహస్వామి గుట్ట చుట్టు ఎడ్లబండ్ల ప్రదక్షణ అనంతరం రాత్రి స్వామివార్లను గ్రామంలోని పురవీధుల్లో ఊరుగిస్తారు. స్వామివారి కళ్యాణానికి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, జిల్లాలోని పలు ప్రాంతాల భక్తులు నెక్కొండ మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారస్తులు, కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు రామసహాయం ఉపేందర్‌రెడ్డి, దేసు కుమారస్వామి, కపిల్, కొత్త వీరారెడ్డి, ఇనుగాల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## త్యాగపూరితం నాంచారమ్మ చరితం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ః** వెంకటాపూర్ మండలంలోని రామాంజపూర్ గ్రామంలో ఎరుకల నాంచారమ్మను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ సీతక్క గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మన కట్టు బొట్టు మన పూర్వీకులు మనకు ఇచ్చిన ఆచార సాంప్రదాయలను కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఎరుకల నాంచారమ్మ దీవెనలు ప్రజా ప్రభుత్వానికి ఉండాలని వచ్చే జాతర వరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆలయ అభివృద్ధి కృషి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన అనిల్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోఫోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం వర్గల్ మండల కాంగ్రెస్ నేత అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో యువనేతలు చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సల్మాన్, మహబూబ్, నందకుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలో అఖినపల్లి మల్లారం, కత్తిగూడెం, గ్రామలలో బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు కుదుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో గ్రామ ముఖ్య నాయకులతో కలిసి పట్టభద్రుల ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో పట్టభద్రుల ఏంఎల్‌సి అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. లక్షినారాయణ మాట్లాడుతూ, విద్యావంతుడు, బిట్స్ ఫిలానీ లో గోల్డ్ మెడల్ సాధించి, అమెరికాలో ఫేస్ బుక్, సిటీ బ్యాంక్ లాంటి పెద్ద పెద్ద కంపెనీల్లో పనిచేసి,పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలనీ వచ్చి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన యువ నాయకులు రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను వేడుకుంటున్న అని అన్నా. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, కర్రీ శ్యాంబాబు, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, కత్తిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు రొద్ద సుదర్శన్ ,మండల నాయకులు రాజమల్ల సుకుమార్,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గందం కిషోర్, దొద్ద సాంబశివారావు, దొద్ద ప్రశాంత్, ముళ్ళపూడి వెంకటేశ్వరావు, చిట్టిపల్లి రాము, కొంబొట్టుని వాసు,ధర్మారాజు,పాల్గొన్నారు.



## మల్లూరు హేమాచలుని కళ్యాణం దర్శించిన సీతక్క



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం లోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి క్షేత్రంలో జరిగిన కళ్యాణం కు హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ లోని రెండవ యాదాద్రిగా పిలువబడే మల్లూరు శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలని లక్ష్మి నరసింహ స్వామీ కరుణ కటాక్షాలు ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి ఉండాలని మంత్రి ప్రార్థించారు . వీరి వెంట రవళి రెడ్డి శానం నిర్మల ముత్తినేని ఆదినారాయణ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, గుమ్మడి సోమయ్య, యాణయ్య పాల్గొన్నారు.

### త్వరలోనే... బిఆర్ఎస్ సీనియర్లు

## కాంగ్రెస్‌లో చేరుతారు



**ప్రజాపక్షం/గజ్వేల్:** సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, రైతు సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు, రూ.2 లక్షల రుణమాఫీ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, సన్నవడ్లకు రూ.500 ల బోనస్ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయితే ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన బిఆర్ఎస్, బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ తమ రాజకీయ ఉనికి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలో 50 ఏళ్ల అభివృద్ధి జరిగిందని గొప్పలు చెప్పే నాయకుల అవినీతి, భూకబ్జాలు ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఇందిరాపార్కు చౌరస్తా నుండి కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ సీఎం కేసీఆర్ లను కోరితే తమ మాటలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సహకారంతో నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని అన్నారు. పార్టీలో గుర్తింపు లేకపోవడంతోనే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీలోని సీనియర్లు కాంగ్రెస్ లో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. రేవంత్ సర్కార్ పై దుష్ప్రచారం మానుకొని పాలనకు సహకరించాలని వివరించారు.

## మేధావులతోనే మార్పు మొదలవ్వాలి

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి :** ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై చట్ట సభల్లో మీ తరుపున ప్రశ్నించే గొంతుకైన ఖమ్మం,నల్లగొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి పెద్దల సభకు పంపాలని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పిలుపునిచ్చారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి హరీష్ రావుతో పాటు తెలంగాణ తొలిశాసన సభాపతి,ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి,మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి,ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి,మాజీ వికలాంగుల చైర్మన్ వాసేదేవరెడ్డి,ఎంపి అభ్యర్థి సుధీర్ రెడ్డి హజరైనారు.పట్టబద్రుదల ఎన్నికల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన గెలిచేది బిఆర్ఎస్ అని అన్నారు.ఈ నెల 27న జరిగే ఖమ్మం, నల్గోండ, వరంగల్, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపిస్తే మీ సమస్యలపై నిలదీస్తాడని ప్రభుత్వ మెడలు వంచి పనులు చేస్తాడని ఏనుగు రాకేష్ రెడ్డిని గెలిపించుకోవసిన బ్యాధ్యత మన కార్యరక్తలపై ఉందని,ప్రతి కార్యకర్త అందరు సమన్వయంతో పనిచేసి చట్ట సభల్లోకి పంపాలని కార్యకర్తలను కోరారు.ఈ సమావేశంలో జెడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు,మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు,వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి,జెడ్పీ వైస్ చైర్ పర్సన్ కల్లెపు శోభ రఘుపతి రావు,మాజీ గంధాల సంస్థ చైర్మన్ బుర్ర రమేష్,కొత్త హరిబాబు,కటకం జనార్ధన్ కౌన్సిలర్‌లు నాయకులు పాల్గోన్నారు.



## స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్ కు అర్హత సాధించారు. గత డిసెంబర్ నెలలోనిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ అర్హత పరీక్షలో ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన స్కాలర్‌షిప్ ఫలితాల్లో జిల్లా నుండి 25 మంది విద్యార్థులు అర్హత సాధించగా మహాదేవపూర్ నుండి 25 మంది విద్యార్థులు పాల్గొన్న అర్హత పరీక్షల్లో 5 గురు విద్యార్థులు అర్హత సాధించినట్లు సంవత్సరానికి 12 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్ అందనుంది. జిల్లా కు వచ్చిన 25 స్కాలర్‌షిప్‌లో 20 శాతం మహాదేవపూర్ బాలికల పాఠశాలకు రావడం విషేషం. బాలికల పాఠశాలకు చెందిన చిటికేసి అన్విత, మట్టి పావని, మహ్మద్ రిమ్షా, బద్దెల విష్ణుప్రియ, జరిగెరితిక,బాలుర పాఠశాల నుండి ఆరెందుల రాజశేఖర్, అంబట్‌పల్లి జిల్లా పరిషత్ నుండి ఆశిష్‌లు అర్హత సాధించినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెల్లడించారు. విజయం సాధించడానికి దోహదపడిన ప్రధానోపాధ్యాయురాలు సరత,ఉపాధ్యాయుడు మద్ద మధు, దిలీప్ కుమార్, శ్రీనివాస్, ఒలిపాష, సుధారాణి, ఇతర ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పలువురు అభినందించారు.



## రెండు లక్షలతో నీలం మధుదే విజయం



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు రెండు లక్షల మెజార్టీతో గెలుస్తారని యూత్ కాంగ్రెస్ మండల నాయకులు అజారుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం రోజు విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పూర్తిగా అమలు చేశారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్రంలో అధికారంలో తెచ్చారని రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త గ్రామంలలో మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజును గెలుపునకు పని చేశారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.మెదక్ జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ నమోదు

(మొదటిపేజీ తరువాయి)

ఎరువులు అమ్మినస్తీతే అలాంటి వారిపై పీడి యాక్ట్ నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిభంధనల ప్రకారం నడుచుకోవాలని రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్ లోకి నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయాలు జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి రోజు జిల్లాలో ఏదో ఒక చోట ఫర్టి లైజర్ షాపులలో వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టి నివేదిక అందజేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టాస్క్ పోర్స్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నకిలి విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టించే అవకాశం ఉందని అక్రమంగా విత్తనాలు, ఎరువులు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్ల తో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, వ్యవసాయ అధికారులు, ఫర్టి లైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న విద్యావంతులు ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఓటు వేసి పట్టభద్రులందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ హరిశంకర్ కోరారు. గురువారం 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఇండ్లకు వెళ్ళి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, బిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, కార్యదర్శి వనం కుమార్, నాయకులు కోరే కృష్ణ, మరుపల్ల గౌతం, కళ్యాణపు వెంకటేశ్వర్లు, పోలేపాక రాజన్ బాబు, సాదుల రంజిత్, గజ్జి సాంబయ్య, గోనె మధు, ఎండి ఫరీద్, లలిత, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కుర్మ, యాదవుల ఆశలు ఆవిరి



**ప్రజాపక్షం/గజ్వేల్:** గత కేసిఆర్ ప్రభుత్వ హయాంలో యాదవులు, గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ 75 శాతం సబ్సిడీపై గొర్రెల యూనిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఆ పథకాన్ని చెత్తబుట్టలో వేసినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ పార్టీ బాధ్యులు వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో యాదవులు, గొల్ల కురుమల ఆశలు ఆవిరైపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మొదటి విడత పంపిణీని పూర్తి చేయగా, రెండో విడత పంపిణీ కోసం లబ్ధిదారులను గుర్తించి డీడీలు కట్టి ప్రభుత్వానికి చెల్లించినట్లు చెప్పారు. అయితే ప్రభుత్వం వద్ద సొమ్ము డిపాజిట్ అయినప్పటికీ లబ్ధిదారులకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం చెందినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ అధికారం చేపట్టి 6నెలలు గడుస్తున్నప్పటికీ ఆ పథకం ఊసే ఎత్తడం లేదని చెప్పారు. కాగా ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని పక్షంలో స్పష్టమైన ప్రకటన చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

# మల్లూరు శ్రీ హేమచల నృసింహుని కల్యాణం

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం రెండో యాదాద్రిగా పిలువబడే ప్రసిద్ధి పుణ్యక్షేత్రం స్వయంబు వెలసిన శ్రీ హేమచల లక్ష్మి నరసింహ స్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి కళ్యాణం అంగరంగా వైభవంగా చూడడానికి రెండు కళ్ళు సరిపోలేదు అన్నట్లు జరింగింది. నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలా భాగంగా ఒక గట్టం ముగిసింది. ఎన్నికల కోడ్ కారణంగా నూతన వదు వరులు అయిన స్వామివారికి పెళ్లి బట్టలు కళ్యాణం జరిపించే భద్రాచలం సీతారామచ చంద్రస్వామి ఆలయ పండితులకు ఆలయ ఈఓ శనిగేల మహేష్ అందజేశారు. శ్రీ లక్ష్మి నృసింహుని కళ్యాణం చూడడానికి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తిస్ గడ్, తెలంగాణ అన్ని ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణం తిలకించారు. స్వామి వారి బ్రహ్మోస్తావాలకు వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం ట్రాఫిక్ సమస్య రాకుండా భక్తులు క్యూ లైన్ వెళ్ళుట కొరకు పోలీస్ శాఖ



వారు తగు జాగ్రత్తలు తీసుకోని ప్రత్యక్షంగా ఎఎస్‌పి గితే మహేష్ బాబాసాహెబ్ సిఐ మండల రాజు, స్థానిక ఎస్ఐ రవికుమార్ 50 పోలీస్ సిబ్బందితో పర్యవేక్షంచారు.

**పోటెత్తిన భక్తులు ప్రముఖులు స్వామివారి దర్శనం**

తెలంగాణ రాష్ట్ర పంచాయితీ శాఖ మంత్రి దణసరి సీతక్క బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం బిఅర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మైల జయరాం రెడ్డి, కుడుముల లక్మి నారాయణ,సురేష్, మాజీ చైర్మన్ ముకుందం అన్ని పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## శక్తిపీఠంలో మహాద్భుతంగా మహాపూజలు..

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండల కేంద్రంలో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో, నిర్మితమై, ప్రతినిత్యం భక్తులకు దర్శనమిస్తూ,భక్తుల కొంగు బంగారమై,వారు కోరిన కోరికేలను తీర్చడమే కాకుండా తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో గురువారం పౌర్ణిమా పర్వదినం సందర్బంగా అమ్మవారి ఉపాసకులు బ్రహ్మర్శి, శాస్త్రల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో చేతులమీదుగా అమ్మవారికి పీతవర్ణ వస్త్రలతో విశేష అలంకరణ గావించి, అమ్మవారికి అభిషేకం, హరిద్రార్చన అష్టోత్తర శతనామర్చనలు, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించి నానావిధ పలాలతో నైవేద్యం సమర్పించిన అనంతరం శక్తిపీఠం ప్రాంగణంలోని ధ్యాన మందిరంలో బగలాముఖీ మహమంత్ర హావనము అమ్మవారి భక్తుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగినది. బగలాముఖీ శక్తిపీఠంలో ప్రతి పౌర్ణమ పర్వదినం సందర్బంగా మాదిరిగానే గురువారం నిర్వహించిన పౌర్ణిమ పర్వదిన మహ



మంత్ర హావనములో పాల్గొన్న అమ్మవారి భక్తులందరికి శ్రీగురుపీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమంలో బగలాముఖీ శక్తిపీఠం కార్యనిర్వాహక సభ్యులు జిన్నారం పెద్దగొని సూర్యం కుమార్ గౌడ్, గ్రామకమిటీ అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, వంజరి కొండల్, బాసంపల్లి పోచ గౌడ్, రాజీపేట రాములు, వర్గంటి రమేష్ గుప్త, ముయ్యడి సింహం, రాజీపేట కిషన్, విశ్వశ్రీ లా ఛాంబర్స్ సీఎఓ లిఖిత, నల్లపల్లి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి (చిన్న ), కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాంలను సకాలంలో అందజేయాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలను అందజేయాలని సిద్దిపేట



డిఆర్డీ పిడి జయదేవ్ ఆర్య సూచించారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 34 పాఠశాలల్లో 2184 మంది విద్యార్థులకు రెండు జతల చొప్పున 4372 జతలు కుట్టాడం కోసం 8 కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఒక విద్యార్థికి ఒక్క యూనిఫాం చొప్పున మాత్రమే అందించేందుకు క్లాత్ వచ్చిందని పాఠశాలలు పునఃప్రారంభమయ్యే లోపు విద్యార్థులకు యూనిఫాంలను అందజేసేందుకు పనిని వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు.వీరి వెంట సూపరిండెంట్ అంజయ్య,ఏపిఎం నర్సయ్య,సిసి సారయ్య తదితరులున్నారు.

### గ్రామాలకు శాపంగా మారిన

## గత పాలకు అనాలోచిన నిర్ణయాలు

**ప్రజాపక్షం/నెక్కొండః** దేశ స్వాతంత్ర్యం నాటి నుండి మొన్నటి భారత రాష్ట్ర సమితి పాలన వరకు గ్రామాలలో మంచి చెడు చూసుకోవడానికి ప్రభుత్వం నియమించిన ఒక అధికారులు ఉండేవారు. గతంలో పటేల్, పట్వారిలో ఉండేవారు వీరి ఆగడాలు శృతిమించుకోవడంతో ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండలాలను స్థాపించారు. ప్రజలకు అధికారుల ప్రజల పాలన సౌలభ్యంగా ఉంటుందని ఉద్దేశ్యంతో కానీ మొన్నటి వరకు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు తన మంత్రివర్గ అనుచరులు తీసుకున్న అనాలోచిత నిర్ణయంతో నేడు తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు విచ్చిన్నమై అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా గ్రామాలలో బాధ్యతలు ఎవరికైనా నియమించాలని అలాంటప్పుడే ఆయకట్టు చివరి రైతున్నల పంట పొలాలకు సక్రమంగా నీరు వెళుతుంది. ప్రకృతి సంపద(చెరువులు, కుంటలు, గుట్టల, నల్లరేగడి, మట్టి) దళారుల నుండి కాపాడినట్టు అవుతుందని రైతులు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పెట్రోల్ బంకు తనిఖీ చేసిన లీగల్ మెట్రాలజీ అధికారులు...

**ప్రజాపక్షం/శివ్వంపేట :** పెట్రోల్, డీజిల్ అమ్మకాలలో ఏవైనా అవకతవకలు జరిగితే తప్పకుండ చర్యలు తీసుకుంటామని జిల్లా లీగల్, మెట్రాలజీ అధికారి సుధాకర్ అన్నారు. పెట్రోల్ తక్కువ వస్తుందని ఆరోపణలు ఎదుర్కొంటున్న శివ్వంపేట అంజన (భారత్ ) పెట్రోల్ బంకును గురువారం ఆయన తనిఖీ చేశారు. కస్టమర్ల ముందు పెట్రోల్, డీజిల్ కొలతలు వేసి పరిశీలించారు. సేల్స్ బోర్డు, మదర్ బోర్డు పరిశీలించిన అనంతరం లీగల్, మెట్రాలజీ అధికారి సుధాకర్ మాట్లాడుతూ పెట్రోల్ బంకులో మోసం జరుగుతుందని అందిన పిర్యాదు మేరకు అంజన పిల్లింగ్ స్టేషన్ తనిఖీ చేయడం జరిగినదని, బంకులోని 4 పెట్రోల్, 4 డీజిల్ గన్ లతో పెట్రోల్, డీజిల్ ను కొలత చేయగా 5 లీటర్ల పెట్రోల్ కు గాను 20 మిల్లి లీటర్లు తక్కువగా వస్తోందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లస్, మైనస్ ల కింద ఇలాంటి



చిన్న తప్పులు చర్యల ఉపక్రమణకు తావులేదని,50 మిల్లిలీటర్లు తక్కువగా నమోదైతే మాత్రం తప్పకుండ పెట్రోల్ బంకును సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. భారత్ పెట్రల్ బంకులో మరుగుదొడ్ల సౌకర్యం, ఉచిత ఎయిర్ సౌకర్యం ఏమి లేవని, కస్టమర్లతో పెట్రోల్ బంకు సిబ్బంది దురుసుగా వ్యవరిస్తారని వినియోగదారులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కస్టమర్లంటే వ్యాపారులకు దేవుళ్ళతో సమానమని, అలాంటి వారితో దురుసుగా వ్యవహరించడమెంటని ఆయన పెట్రోల్ బంకు సిబ్బందిపై ఆయన మండిపడ్డారు.

## రెవెన్యూ అధికారుల బెదిరింపులు మానుకోవాలి

**ప్రజాపక్షం/ములుగుప్రతినిధిః** ములుగు మండలం ప్రేమ్‌నగర్‌లో నివాసముంటున్న గిరిజనుల పట్ల రెవెన్యూ అధికారుల ఆగడాలు, బెదిరింపులను ఖండిస్తున్నామని ఎల్‌హెచ్‌పిఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ్‌నగర్‌లోని సర్వే నెంబర్ 427/1లో గుగులోత్ సమ్మయ్య, తండ్రి తారీయతో కలిసి తన ముగ్గురు కుమారులైన గుగులోతు రవి, గుగులోతు రాజన్న, గుగులోతు శ్రీను కుమార్తె అయిన గుగులోతు సరితలు ఇళ్లు కట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారని, గత 56 సంవత్సరాల క్రితం 1968లోనే పెంట అయిలయ్య యాదవ్ దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని





అన్నారు. ఇట్టి భూమిని తన కుమారులతో కలిసి సుమారు ఒక 1 ఎకరం 10గుంటల భూమిని వ్యవసాయం చేస్తూ అదే ప్రాతంలో 2012 సంవత్సరంలో నివాస గృహాన్ని నిర్మించుకొని స్థానికంగానే ఉంటు చిన్న కిరాణ కొట్టు నడిపించుకుంటు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాల్సిన రెవెన్యూ అధికారులే తప్పుడు సర్వే నంబర్లు సృష్టించి ఇలా పేద కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం, పోలీసుల ద్వారా అక్రమ కేసులు పెట్టించడం తగదని మండిపడ్డారు.

## నేడు తోర్నాలలో విత్తన మేళ..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** సిద్దిపేట రూరల్ మండలం తోర్నాలలోని వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో నేడు విత్తన మేళను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా వివిధ రకాల వరి,కంది విత్తనాలు విక్రయానికి అందుబాటులో ఉంటాయని రైతులు పరిశోధనా స్థానానికి నేరుగా వచ్చి పొందవచ్చాని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్‌లు 9849822270,7337399466,9542666355,9550573344,9989264126,9494877170 సంప్రదించాలని తెలిపారు.